సాక్షి యాదాద్రి భువనగిరి

గురువారం : 29 : ఆగస్టు : 2024



రోడ్లపైనే పార్కింగ్

ఆలేరు పట్టణంలో ఇష్టారాజ్యంగా వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - 9లో

సాగర్ సమాచారం



పూర్తిస్థాయి నీటి మట్టం :	590 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం	: 590.00 అడుగులు
ఇన్‌ఫ్లో	: 1,95,250 క్యూసెక్కులు
క్రస్ట్‌గేట్లు	: 1,45,800 క్యూసెక్కులు
విద్యుదుత్పాదన కేంద్రం ద్వారా	: 29,070 క్యూసెక్కులు
కుడికాల్వ ద్వారా	: 9,700 క్యూసెక్కులు
ఎడమకాల్వ ద్వారా	: 8,280 క్యూసెక్కులు
ఏఎమ్మార్పీకి	: 1,800 క్యూసెక్కులు
వరద కాల్వకు	: 600 క్యూసెక్కులు

మూసీ సమాచారం



పూర్తిస్థాయి నీటి మట్టం :	645 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం:	643.40 అడుగులు
ఇన్‌ఫ్లో	: 538.08 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో	: 539.02 క్యూసెక్కులు
ఎడమకాల్వకు	: 263.34 క్యూసెక్కులు
కుడికాల్వకు	: 215.46 క్యూసెక్కులు

రుణం తీరుస్తామని..

రుణమాఫీ కాని రైతుల వద్దకు వెళ్లి వివరాలు సేకరించనున్న అధికారులు

- నేటి నుంచి 10వ తేదీ వరకు సర్వే
- రైతుభరోసా యాప్‌లో నమోదు
- గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించిన వ్యవసాయ శాఖ



భువనగిరి ఏఓ కార్యాలయంలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న వ్యవసాయ అధికారులు

సాక్షి, యాదాద్రి : రేషన్ కార్డు లేకపోవటం, ఆధార్ కార్డులో తప్పులు, పట్టాదార్ పాస్ పుస్తకంలోని పేరుతో సరిపోలకపోవటం వంటి కారణాలతో రుణమాఫీ జరగని రైతుల వివరాలు సేకరించేందుకు జిల్లా వ్యవసాయ శాఖ సన్నద్ధమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుంచి క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే చేపట్టనుంది. నేటినుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు సర్వే కొనసాగనుంది. ఇందుకోసం అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా రేషన్‌కార్డు లేని రైతులు 16,400 మంది ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారు. వీరితో పాటు రుణమాఫీ కాలేదని గ్రీవెన్‌సెల్లకు బుధవారం నాటికి 3,900 దరఖాస్తులు వచ్చాయి.

వివరాల నమోదుకు రైతుభరోసా యాప్

రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. రుణమాఫీ కాని రైతులు ఆందోళనలకు దిగడం, మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్‌సెల్లకు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. సాంకేతిక సమస్యల వల్ల చాలా మందికి రుణాలు మాఫీ కాలేదని వ్యవసాయ అధికారులు గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో బాధిత రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం రైతుభరోసా యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. అధికారులు తమ సర్వేలో సేకరించిన రుణమాఫీ కాని రైతుల వివరాలను రైతుభరోసా యాప్‌లో నమోదు చేయనున్నారు. రుణమాఫీ కాని రైతుల జాబితా ఇప్పటికే అధికారులకు చేరింది. జాబితాల ప్రకారంగా మండల వ్యవసాయ అధికారులు బుధవారం ఏఈఓలతో కలిసి గ్రామాలవారీగా సర్వే చేపట్టడానికి కార్యాచరణ సిద్ధం చేశారు.

యాప్ ట్రయల్ రన్ పూర్తి

వ్యవసాయ అధికారులు మంగళవారం రైతుభరోసా యాప్ ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేశారు. కాగా గ్రీవెన్‌సెల్లకు వచ్చిన ఫిర్యాదులను ఏఓలు మాత్రమే పరిశీలించేందుకు అవకాశం కల్పించారు. ఏడీఏ, డీఏఓ పర్యవేక్షించడానికి వీలు కల్పించారు.

అప్పు రూ.2 లక్షల లోపే ఉంది



రూ.2 లక్షలు రుణం తీసుకున్నారు. కొంత చెల్లించాను. ప్రస్తుతం రూ.1.98 లక్షలు బ్యాంకులో అప్పు ఉంది. రుణమాఫీ జాబితాలో నా పేరు రాకపోవడంతో వ్యవసాయ అధికారులకు ఆశ్రయించగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈసారైనా రుణమాఫీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–భూక్యా బీమ్లా, రెడ్డినాయక్‌తండా, భువనగిరి మండలం

తక్కువ ఉన్నా మాఫీ కాలేదు



అరూర్ కెనెరా బ్యాంకులో రూ.1.20లక్షలు పంరుణం తీసుకున్నా. వడ్డీతో కలిపి రూ. 1.97లక్షలు అయ్యిందని బ్యాంకు అధికారులు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నాకు రుణమాఫీ కావాలి. మాఫీ కాకపోవడంతో బ్యాంకుకు వెళ్లాను. వారి సూచన మేరకు దరఖాస్తు చేశాను.

–చిలుకమర్రి ఉపేంద్ర, అరూర్, వలిగొండ మండలం



దరఖాస్తులు అందజేయడానికి భువనగిరి ఏఓ కార్యాలయానికి వచ్చిన బాధిత రైతులు

సర్వే ఇలా కొనసాగుతుంది

- రుణమాఫీ కాని రైతుల ఇళ్లకు వ్యవసాయ అధికారులు వెళ్తారు. ఇంటి యజమాని, అతని భార్య, కుమారుడు, కూతురు, ఇతర కుటుంబీకులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను ఆధార్‌కార్డు నంబర్లు ఆధారంగా గుర్తిస్తారు.
- ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలను పరిశీలించి రైతుల పేర్లు పోల్చి చూస్తారు.
- ఇదే సమయంలో మండల వ్యవసాయ అధికారి రైతులతో సెల్ఫీ దిగుతారు.
- రైతు సంతకం తీసుకుంటారు. ధ్రువీకరిస్తూ పంచాయతీ కార్యదర్శి సంతకం కూడా తీసుకుంటారు. సేకరించిన వివరాలతో పాటు సెల్ఫీ ఫొటోను రైతుభరోసా యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు.

న్యూస్‌రీల్

31నుంచి రాజకీయ శిక్షణ తరగతులు

భువనగిరిటౌన్ : వ్యవసాయ రంగంపై మరింత అవగాహన పెంచడం, రైతుల సమస్యలపై పోరాట పటిమ, చైతన్యం తీసుకువచ్చేందుకు రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ తెలిపారు. బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాందాసుపల్లి స్టేజీ వద్ద ఉన్న శుభం గార్డెన్‌లో ఈనెల 31, సెప్టెంబర్ 1,2 తేదీల్లో మూడు రోజుల పాటు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు మంగ నర్సింహులు, బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, కందాడి సత్తిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, బబ్బురు పోషెట్టి, గాన్నే బోయిన విజయ భాస్కర్, ర్యాకల శ్రీశైలం, చంద్రయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల క్షేత్రపర్యటన



మహిళలతో కలిసి నాట్లు వేస్తున్న విద్యార్థులు

భువనగిరి రూరల్ : ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు తమ క్షేత్రపర్యటనలో భాగంగా బుధవారం భువనగిరి మండలంలోని వీరవెల్లి, చందుపట్ల గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు వరి, పెసర, కొర్ర పంటలను పరిశీలించారు. రైతు రేగు శ్రీశైలం వ్యవసాయ క్షేత్రంలో మహిళలతో కలిసి వరి నారు పంచి, నాట్లు వేశారు. వరిలో కలుపు, కాండం తొలిచే పురుగు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి

రామన్నపేట,మోత్కూరు : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా సంక్షేమ అధికారిణి క్రిష్ణవేణి హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలతో బుధవారం రామన్నపేట, మోత్కూరు ఐసీడీఎస్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన ఆహార పదార్థాలు, కోడిగుడ్లు, పాలు, బాలామృతం, పప్పు మొదలైనవి నాణ్యమైనవిగా ఉన్నట్లు నిర్ధారణ అయిన తరువాతనే బయోమెట్రిక్ వేసి సప్లైదారుడి నుంచి తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ ఆహార పదార్థాలను పరిశీలించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీడీపీఓలు వెంకటరమణ, జ్యోష్న, అదనపు సీడీపీఓ సమీరాబేగం, సూపర్‌వైజర్లు, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం



పరుగు పందెంలో పాల్గొన్న ఉద్యోగులు

భువనగిరి : క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయనేయులు పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భువనగిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో బిజీగా ఉండడం వల్ల ఒత్తిడికి లోనవుతుంటారని, రోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

30న నీటిపారుదల శాఖపై సమీక్ష

- హాజరుకానున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు



సమీక్ష సమావేశం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం, కలెక్టర్, నాయకులు

భువనగిరిటౌన్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నీటి పారుదల వనరులపై ఈ నెల 30న జిల్లా కేంద్రంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు హాజరుకానున్నారు. ముఖ్యంగా బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్లు, బునాదిగాని కాలువ పనులపై చర్చించి, అక్కడే నిధులు కేటాయించే అవకాశం ఉందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాగునీటి కాలువలను త్వరగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కాగా సమావేశం ఏర్పాటు చేయనున్న భువనగిరిలోని న్యూ డైమెన్షన్ స్కూల్‌ను ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే పరిశీలించారు. వారి వెంట అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, స్థానిక నాయకులు ఉన్నారు.

స్టడీ సెంటర్లలో నాణ్యమైన విద్య

భువనగిరి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్ ధర్మనాయక్ తెలిపారు. భువనగిరిలోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాలలోని స్టడీ సెంటర్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టడీ సెంటర్లలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ఇందుకోసం వినూత్నమైన విధానాలు అవలంభించాలని నిర్వాహకులకు సూచించారు. అకాడమిక్ ఆఫర్లతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కళాశాల స్టడీ సెంటర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ఉత్తమ కేంద్రంగా రూపుదిద్దుకుంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, స్టడీ సెంటర్ జాక్టో బాలయ్య, అధ్యాపకులు బాల్‌రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాలరాజు, పాండురంగం, లింగస్వామి, శివ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



స్వామి, అమ్మవారి జోడు సేవలను ఆలయ మాడవీధిలో ఊరేగిస్తున్న అర్చకులు

యాదాద్రిలో ఆధ్యాత్మిక పర్వాలు

యాదగిరిగుట్ట రూరల్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో బుధవారం ఆధ్యాత్మిక పర్వాలు ఘనంగా నిర్వహించారు. స్వయంభూలకు, ప్రతిష్ఠా అలంకార మూర్తులకు వేకువజామున సుప్రభాత సేవ చేపట్టారు. అనంతరం నారసింహస్వామికి అర్చన, అభిషేకం చేసి భక్తులను దర్శనానికి అనుమతించారు. అలాగే ముఖమండపంలో అష్టోత్తర పూజలు, ప్రాకార మండపంలో శ్రీ సుదర్శన నారసింహహోమం, నిత్యకల్యాణం, జోడు సేవలు నిర్వహించారు. ఆయా వేడుకల్లో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ విభాగాల ద్వారా స్వామివారికి రూ.21,66,584 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు.

కొనసాగుతున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు

యాదాద్రిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు రెండో రోజు బుధవారం కొనసాగాయి. స్వామివారి సేవను ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు.

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

- కొలనుపాక, స్వర్ణగిరి క్షేత్రాలను సందర్శించనున్న జిష్ణుదేవ్ వర్మ
- కలెక్టరేట్‌లో వివిధ రంగాల ప్రముఖులతో ముఖాముఖి



కొలనుపాకలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

సాక్షి, యాదాద్రి : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జిల్లా పర్యటనకు యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. గురువారం మధ్యాహ్నం 2.30కి ఆలేరు మండలం కొలనుపాకకు గవర్నర్ చేరుకుంటారు. అక్కడ జైన దేవాలయం, శ్రీ చండీకాంబ సహిత సోమేశ్వర ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించనున్నారు. అలాగే పురావస్తు శాఖ మ్యూజియానికి వెళ్లి పురాతన, చారిత్రక వస్తువులు, విగ్రహాలను పరిశీలించనున్నారు. అర్చకులు జైన సంప్రదాయాల ప్రకారం గవర్నర్‌కు స్వాగతం పలికి సన్మానిస్తారు. అక్కడినుంచి భువనగిరి స్వర్ణగిరి క్షేత్రాన్ని సందర్శించి పూజలు నిర్వహించనున్నారు. స్వర్ణగిరి నుంచి కలెక్టరేట్ చేరుకుంటారు. అక్కడ వివిధ శాఖల అధికారులతో సమావేశమై ప్రభుత్వ పథకాల అమలుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమీక్షిస్తారు. అనంతరం కవులు, కళాకారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీతలతో గవర్నర్ సమావేశం అవుతారు. గవర్నర్‌తో సమీక్ష నేపథ్యంతో అధికారులు తమ శాఖలకు చెందిన ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకున్నారు.

ఏర్పాట్ల పరిశీలన

కొలనుపాక, భువనగిరిలో గవర్నర్ పర్యటించే ప్రాంతాలను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కలెక్టర్‌తో కలిసి పరిశీలించి సూచనలు చేశారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేయడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని బీర్ల అయిలయ్య తెలిపారు. అలాగే భువనగిరి ఆర్డీఓ అమరేందర్, రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం ఏర్పాట్లను పరిశీలించింది.

'ఇంటర్మీడియట్' సిబ్బంది రెన్యువల్

రామగిరి(నల్లగొండ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్‌టైం లెక్చరర్లు, పార్ట్‌టైం ల్యాబ్ అసిస్టెంట్లు, ఔట్ సోర్సింగ్, గెస్ట్ అధ్యాపకులను ప్రభుత్వం రెన్యువల్ చేసింది. వీరిని ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రెన్యువల్ చేస్తూ బుధవారం ఇంటర్మీడియట్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

జిల్లాల వారీగా వివరాలు ఇలా..

- నల్లగొండ జిల్లాలో కాంట్రాక్టు లెక్చరర్లు 31, పార్ట్‌టైం లెక్చరర్లు 01, పార్ట్ టైమ్ ల్యాబ్ అసిస్టెంట్లు 05, ఔట్ సోర్సింగ్ 09, గెస్ట్ లెక్చరర్లు 53 మందికి రెన్యువల్ అయ్యింది.
- సూర్యాపేట జిల్లాలో కాంట్రాక్ట్ లెక్చరర్లు 14, పార్ట్‌టైం ల్యాబ్ అసిస్టెంట్లు 01, గెస్ట్ లెక్చరర్లు 40 మందిని రెన్యువల్ చేసింది.
- యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంట్రాక్ట్ లెక్చరర్లు 26, పార్ట్‌టైం లెక్చరర్లు 03, పార్ట్‌టైం ల్యాబ్ అసిస్టెంట్లు 01, ఔట్ సోర్సింగ్ 05, గెస్ట్ లెక్చరర్లు 25 మందికి రెన్యువల్ అయ్యింది.

ఉచిత విద్య.. ప్రభుత్వాల బాధ్యత

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

చౌటుప్పల్ : పేద, మధ్య తరగతి వర్గాలకు ఉచిత విద్యను అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని, తద్వారా ఆయా వర్గాలు మేలు చేకూరుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్.మూర్తి పేర్కొన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమరభేరి పేరుతో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్‌యాత్ర బుధవారం చౌటుప్పల్‌లో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రభుత్వ విద్యారంగం నిస్సహాయ స్థితిలో ఉందన్నారు. తక్షణమే సరిపడా నిధులు కేటాయించి విద్యారంగాన్ని పరిరక్షించాలని, ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లావుడియా రాజు, కార్యదర్శి చింతల రాజు, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, నాయకులు వెంకటేశం, శివకుమార్, రాహుల్, నాగరాజు, నరేష్, శ్రీనివాస్, కార్తీక్, నరేందర్, మహేష్, సాయి, మధు, సూర్జిత్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ప్రభుత్వం మాటతప్పింది

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

భువనగిరిటౌన్ : అర్హులందరికీ రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం మాట తప్పిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ విమర్శించారు. గురువారం భువనగిరిలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.2లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని.. అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పారని ఆరోపించారు. అర్హతలున్నా వేలాది మంది రైతులకు రుణమాఫీ వర్తించలేదన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులు రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది ఉండగా కేవలం 20 లక్షల మందికి మాత్రమే మాఫీ అయినట్లు తెలిపారు. రుణమాఫీకి మొత్తం రూ.49,500 కోట్లు అవసరం కాగా.. రూ.31 కోట్లు ఫైనల్ చేసి రూ.26 వేల కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టారని వెల్లడించారు. కానీ, చివరికి రూ.1,793 కోట్లు మాత్రమే మాఫీ చేశారని ఆరోపించారు. రుణమాఫీ కాని రైతులు అయోమయంలో ఉన్నారని, ప్రభుత్వ తీరుకు నిరసనగా గురువారం భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయాల ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

12 ఏళ్లయినా రూ.19 వేలే!

- కనీసం వేతనం, ఉద్యోగభద్రతకు నోచుకోని సమగ్ర శిక్షా అభియాన్ సిబ్బంది
- 2012లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకం
- అధికారంలోకి వస్తే డిమాండ్లు నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ
- ఇప్పటి వరకు తమను పట్టించుకోవడం లేదని ఆందోళన



కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు

భువనగిరిటౌన్ : విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు.12 ఏళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగభద్రత లేకపోవడం, అరకొర వేతనంతో నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నా ప్రభుత్వం తమ సేవలను గుర్తించడం లేదని వాపోతున్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఎనిమిది నెలలు గడిచినా పట్టించుకోకపోవడంతో బుధవారం కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపట్టారు.

నిబంధనల ప్రకారమే నియామకం

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్, రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెరిట్ ఆధారంగా నియమించారు. 2012లో రూ.5వేల వేతనానికి విధుల్లో చేరారు. 12 ఏళ్లు అవుతున్నా ఇప్పటి వరకు రెగ్యులర్ చేయకపోడం, కనీస వేతనం రూ. 19 వేలే చెల్లిస్తుండటంతో గత ఏడాది సెప్టెంబర్‌లో ఆందోళనబాట పట్టారు. అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో మళ్లీ ఆందోళనకు దిగారు.


550 మంది ఉద్యోగులు

సర్వశిక్షా అభియాన్‌లో మొత్తం 550 మంది బోధనేతర సిబ్బంది ఉన్నారు. వారంతా వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో 320, ఐఆర్పీలుగా 25, మెసెంజర్స్ 16, ఎంఎస్ఐలు 15, సీఆర్పీలు 58, పీటీఐలు 74, ఎల్‌డీఏ 17, యూఆర్‌సీ 25 మంది విధులు నిర్వర్తిస్తున్నారు.

డిమాండ్లు ఇవీ..

- ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలి.
- కనీస వేతన చట్టం అమలు చేయాలి.
- రూ.10 లక్షల వరకు జీవిత బీమా, రూ.5 లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేయాలి.
- మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి.
- 61 ఏళ్లు నిండిన ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.20 లక్షలు ఇవ్వాలి.


సీఎం మాట నిలబెట్టుకోవాలి



ఉద్యోగ భద్రత లేకుండా తక్కువ వేతనంతో 12 ఏళ్లుగా పని చేస్తున్నాం. గతంలో తాము ఆందోళన చేస్తున్న సమయంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. మా డిమాండ్లు నెరవేర్చి మాటనిలబెట్టుకోవాలి.

–పాండు, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు


ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కనీస వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారు. ఆర్థిక భారంతో సతమతం అవుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలి.

–కందూరి యాదగిరి, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా ఇంచార్జ్

కుటుంబపోషణ భారంగా మారింది



కేజీబీవీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నా. ప్రభుత్వం చాలీచాలని వేతనం చెల్లిస్తున్నా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నాం ఏళ్లు గడిచినా ప్రభుత్వాలు తమను పట్టించుకోవడం లేదు. ఇకనైనా తమ సేవలను గుర్తించి కనీస వేతన చట్టం అమలు చేయాలి. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి.

–ఇందిర, కేజీబీవీ ఉద్యోగి

క్లుప్తంగా

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కోదాడరూరల్: కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ ఫ్లెక్టైవర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి మృతుడి వయసు సుమారు 50 నుంచి 55 వరకు ఉంటుందని, వంకాయ రంగు షర్టు, వైట్ ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. అతడు భిక్షాటన చేసే వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. మృతదే హాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలలోని మార్చు రీకి తరలించామని, ఆచూకీ తెలిసిన వారు వైద్యశాలలో సంప్రదించాలని పోలీసులు పేర్కొన్నారు.

ఎస్సారెస్పీ నీరు విడుదల చేయాలని రైతుల ధర్నా



మొగ్గయ్యగూడెంలోని ఎస్సారెస్పీ కాలువలో ధర్నా చేస్తున్న రైతులు

చివ్వెంల : ఎస్సారెస్పీ నీరు విడుదల చేయా లని డిమాండ్ చేస్తూ బుధవారం మండల పరిధిలోని మొగ్గయ్యగూడెం గ్రామంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. కాల్వ వస్తుందనే నమ్మకంతో పంటలు సాగు చేశామని తెలిపారు. కానీ నీరు ఇవ్వకపో వడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. దీనివల్ల ఎకరాకు రూ.25 వేల నష్టం వాటిల్లుతుందని అన్నారు. తక్షణమే నీరు విడుదల చేయాలని కోరారు. అధికారు లకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు కొణకంచి వీరభద్రయ్య, డీఎస్‌ఓ జిల్లా కార్యద ర్శి భాష్పంగు సునీల్, రైతులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

బీబీనగర్ : చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా ఇప్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ సూచించారు. బుధవారం ఆయన బీబీనగర్ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. చిన్నారులకు వ్యాక్సిన్ పంపిణీ, వ్యాక్సిన్ స్టాక్ గురించి ఫార్మసిస్టుకు పలు సూచనలు చేశా రు.అనంతరం రాఘవాపూర్ ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. వ్యాక్సిన్లపై ప్రజలకు అవ గాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచిం చారు. వాతావరణంలో మార్పుల కారణంగా జ్వరం కేసులు ఎక్కువ మొత్తంలో నమోదు అవుతున్నాయని, ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెం ట వైద్యాధికారి మౌనిక ఉన్నారు.

శ్రీనిధి డబ్బులు రూ.10లక్షలు స్వాహా

- బేతవోలులో 17 సంఘాలకు చెందిన డబ్బును సొంతానికి వాడుకున్న వీబీకే
- మండల శ్రీనిధి రికవరీ ఏజెంట్ ద్వారా బయటకు వచ్చిన వ్యవహారం

చిలుకూరు: చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో శ్రీనిధి డబ్బుల్లో 17 సమభావన సంఘా లకు చెందిన శ్రీనిధి డబ్బులు సుమారుగా రూ.10 లక్షలను సంబంధిత వీబీకే (విలేజ్ బుక్ కీపర్) స్వాహా చేశాడు. ఈ విషయం శ్రీనిధి మండల రిక వరీ ఏజెంట్ ద్వారా బుధవారం వెలుగులోకి వచ్చిం ది. బేతవోలు గ్రామానికి చెందిన 17 సమభావన సంఘాలకు 2021లో శ్రీనిధి డబ్బులు రూ.42 లక్ష లు మంజూరయ్యాయి. అ డబ్బులను వాయిదాల పద్ధతిలో సంఘం సభ్యులు చెల్లిస్తున్నప్పటికీ వాటిని సంబంధిత వీబీకే బ్యాంక్‌లో జమ చేయ కుండా సొంతానికి వాడుకున్నాడు. అయితే శ్రీనిధి లోన్ డబ్బుల రికవరీకి శ్రీనిధి జిల్లా అధికారులు మండలానికి ఒక ఏజెంట్‌ను నియమించారు. ఈ క్రమంలో సంబంధిత ఏజెంట్ పూర్తి స్థాయిలో డబ్బులు రికవరీ చేసేందుకు క్షేత్ర స్థాయిలో సం



చిలుకూరు మండల సమాఖ్య కార్యాలయం

ఘం సభ్యులను విచారణ చేయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై ఏజెంట్ సం బంధిత వీబీకేను అడగగా వారం రోజుల్లో డబ్బు లను చెల్లిస్తానని చెప్పినట్లు తెలిసింది.

రూ.లక్షకు రూ.500 కమీషన్..

చిలుకూరు మండలంలో శ్రీనిధి లోన్ల మంజురులో సంబంధిత అధికారులు, సిబ్బంది కమీషన్లకు కక్కు ర్తి పడుతున్నట్లుగా తెలిసింది. మండల సమాఖ్య అధికారులు, వీబీకేలు ద్వారా బ్యాంక్‌ల నుంచి సం ఘాలకు శ్రీనిధి లోన్లు మంజూరు చేస్తారు. అయితే ఈ లోన్లు మంజూరు కావాలంటే రూ.లక్షకు రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. అక్రమంగా వసూలు చేసిన డబ్బుల వ్యవహారంపై మండల సమాఖ్య కార్యాలయంలో నిత్యం ఏపీఎం , వీబీకేలకు, సీసీలు, సిబ్బంది మధ్య ఘర్షణ జరు గుతున్నట్లు తెలిసింది. ఈ విషయంప జిల్లా అధికారుల వరకు వెళ్లడంతో పలువురు పీడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

వారం రోజుల్లో చెల్లిస్తానన్నాడు

బేతవోలు గ్రామంలో వీబీకే శ్రీనిధి డబ్బులు సొంతానికి వాడుకున్న మాట వాస్తవమే. వీబీకేను డబ్బుల విషయంపై అడగగా మరో వారం రోజుల్లో చెల్లిస్తానని అన్నాడు. అంతే కాకుండా శ్రీనిధి లోన్ల మంజూరులో రూ.ల క్షకు రూ.500 కమీషన్ తీసుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. మండల సమాఖ్యలో పని చేస్తున్న పలువురు అధికారులపై సూర్యాపేట డీఆర్‌డీఓకి ఫిర్యాదు చేశాం.

– జానకి, శ్రీనిధి రికవరీ చిలుకూరు మండల ఏజెంట్

క్షతగాత్రులను సొంత వాహనంలో తీసుకెళ్లిన ఎమ్మెల్యే

- మానవత్వం చాటుకున్న వేముల వీరేశం

నార్కట్‌పల్లి: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మానవత్వం చాటుకున్నారు. తన పర్యటనలో భాగంగా బుధవారం నార్కట్‌పల్లి నుంచి అమ్మన బోలు వెళ్తున్న క్రమంలో అక్కెనపల్లి గ్రామ శివారు లో ప్రమాదవశాత్తు బైక్ కిందపడడంతో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన ఎమ్మెల్యే తన వాహనం ఆపి గాయాలైన మహిళను చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మహిళకు చికిత్స పూర్తయిన అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధిత మహిళ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



చికిత్స నిమిత్తం మహిళను తన సొంత కారులో తరలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

13 మంది విద్యార్థులను గాయపరిచిన ఎలుకలు

- కొండభీమనపల్లి గురుకులంలో ఘటన

చింతపల్లి: దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామ శివారులోని బీసీ బాలుర గురుకుల పాఠశాల లో నిద్రిస్తున్న విద్యార్థులపై ఎలుకలు దాడిచేయ డంతో 13 మంది విద్యార్థులు గాయపడ్డారు. సంఘ టన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండభీమనపల్లి బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు సోమవారం రాత్రి భోజనం చేసిన అనంతరం నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు 13 మంది విద్యా ర్థులను గాయపరిచాయి. ఈ విషయాన్ని విద్యార్థు లు అధ్యాపకుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాఠశాల హెల్త్ సూపర్‌వైజర్ 13 మంది విద్యార్థులను సమీప గ్రామమైన తూర్పుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సేవలు అందజేశారు. బీసీ గురుకుల పాఠ శాల అపరిశుభ్రంగా ఉండడం వల్లే ఎలుకలు ఎక్కు వగా చేరుతున్నాయని విద్యార్థులు తెలిపారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్

ఎంజీ యూనివర్సిటీ (నల్లగొండ రూరల్): ఇంజనీ రింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి అన్నారు. బుధవారం ఇంజనీరింగ్ మొదటి సం వత్సరంలో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు భారత దేశ మేథో సంపత్తికి నిలయంగా ఉన్నారని ప్రశంసిం చారు. ప్రతి విద్యార్థి యూనివర్సిటీలో ఉన్న వసతు లను సద్వినియోగం చేసుకుని.. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తూ బంగారు భవిష్యత్ నిర్మిం



మాట్లాడుతున్న రిజిస్ట్రార్ అల్వాల రవి

చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని సూచించారు.

బస్సులో సీటు దొరకక..

- కన్నీరు పెట్టుకున్న ప్రయాణికురాలు



కంట నీరు పెట్టుకుంటున్న శ్రావణి

ఆత్మకూరు(ఎం): ఆర్టీసీ బస్సు కోసం రెండు గంటల పాటు నిరీక్షించడం, వచ్చిన బస్సు లో సీటు దొరకకపోవడంతో మహిళా ప్రయాణికులురాలు తోటి ప్రయాణికు రాలితో వాగ్వాదం పెట్టుకుంది. సహనం కోల్పోవడంతో ఆమె కంటనీరు పెట్టుకుంది. అడ్డగూడూరుకు చెందిన శ్రావణి బోడుప్పల్ లో నివాసం ఉంటుంది. బుధవారం ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆత్మకూ రు(ఎం) మండలం రహీంఖాన్‌పేటకు తన నాలుగు సంవత్సరాల పాపతో వచ్చింది. తిరుగు ప్రయాణంలో రహీంఖాన్‌పేట వద్ద బస్సులు ఆపకపోవడంతో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి బైక్‌పై లిఫ్టు అడిగి వచ్చింది. సు మారు రెండు గంటల నిరీక్షిం చిన అనంతరం కిక్కిరిసి ఉన్న ప్రయాణికుల తో ఆర్టీసీ బస్సు వచ్చింది. శ్రావణి ఆ బస్సు ఎక్కి నిల్చుంది. ఈ క్రమంలో సీటు కోసం తోటి ప్రయాణికురాలితో వాగ్వాదం పెట్టు కుంది. దీంతో స హనం కోల్పోయిన శ్రావణి కూతురును పట్టుకుని ఏడ్చింది. దీం తో మిగతా ప్రయాణికులు అక్కడే ఉన్న బియ్యం బస్తా మీద కూర్చోమని చెప్పడం తో సమస్య సద్దుమణిగింది.

కబడ్డీ.. కర్తయ్య

- ఎంతో మందిని కబడ్డీ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన నాగార్జునసాగర్ వాసి
- జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు
- నేడు జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం



కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్తయ్య

నాగార్జునసాగర్: కబడ్డీ అంటే ఆయనకు ప్రాణం. పేద క్రీడాకారుల కోసం తన జీతంలోని కొంత సం పాదన కూడా ఖర్చు చేస్తుంటాడు. ఎంతో మంది జిల్లా క్రీడాకారులను కబడ్డీలో ఉన్నత స్థానాల్లో నిలిపాడు. ఆయనే నాగార్జునసాగర్‌కు చెందిన కర్తయ్య. అట్టడుగు స్థానంలో ఉన్న జిల్లా స్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ జట్లను సబ్ జూనియర్, జూనియ ర్, సీనియర్ విభాగాల్లో అగ్రస్థానంలో నిలిపారు. ఇప్పటివరకు ఎంతో మందిని కబడ్డీ క్రీడాకారు లుగా తీర్చిదిద్దాడు. ఈయన మునుగోడు గ్రామం లోని రాజులూర్దమ్మల కుమారుడు. బాల్యంలోనే తల్లిదండ్రులకు దూరమయ్యాడు. దీంతో అమ్మమ్మ తాత వద్దే పెరిగాడు. విద్యార్థి దశ నుంచే కబడ్డీపై మక్కువ పెంచుకున్నాడు. 17 యేట జిల్లా సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపికై నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాడు. అక్కడి నుంచి వెనుతిరిగి చూడకుండా ఎన్నో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారు డిగా ఎంపికయ్యారు. 1991లో జిల్లా కబడ్డీ అసోసి యేషన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1992 నుంచి 1995వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యద ర్శిగా పనిచేశారు. గత 20 ఏళ్లుగా కబడ్డీ అసోసియే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జిల్లా కార్యదర్శిగా వ్యవ హరిస్తున్నారు. ప్రస్తుతం కర్తయ్య నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ కాలనీ ఉన్నత పాఠశాలలో పీఈడీగా పనిచేస్తున్నారు.

సాధించిన విజయాలు

- 1987లో ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టు తరుపున తమిళనాడు రాష్ట్రంలోని సేలంలోని జరిగిన పోటీలలో పాల్గొన్నారు.
- 1988లో కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరులో నిర్వహించిన విశ్వవిద్యాలయాల పోటీల్లో ఉస్మా నియా యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.
- 1990లో సీనియర్ జాతీయ కబడ్డీ పోటీల్లో రాజస్థాన్ రాష్ట్రం సర్దార్‌షేర్‌లో రాష్ట్రజట్టుకు ప్రాతినిధ్యం వహించారు.
- 1991లో కేరళ రాష్ట్రంలోని అలపూజలో జరిగిన సౌత్‌జోన్ సీనియర్ అంతర్జాతీయ కబడ్డీ పోటీ ల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు.
- 1992లో కర్ణాటక రాష్ట్రంలోని అన్నవరైలో నిర్వ హించిన సీనియర్ జాతీయ సౌత్‌జోన్ కబడ్డీ పోటీ ల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. పోటీ ల్లో సిల్వర్ మెడల్‌ను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టుకు ఆరు పర్యాయాలు కెప్టెన్‌గా వ్యవహరించారు.

జిల్లాకే గర్వకారణం

కర్తయ్య ఎంతో మంది కబడ్డీ క్రీడాకారులకు శిక్షణ అందించారు. ఈయన వద్ద శిక్షణ పొం దిన సీనియర్ పురుషుల విభాగంలో 18మం ది, మహిళా విభాగంలో 16మంది సబ్ జూనియర్ జాతీయ బాలుర పోటీల్లో 32మంది బాలికలు, 26 సబ్‌జూనియర్ జాతీయ పోటీల్లో బాలురు 38మంది, బాలిక లు 18మంది, ఆరుగురు ఇండియా క్యాంపు నకు ఎంపిక అయ్యారు. గత ఏడాది పెద్ద వూర మండలం చింతపల్లిలో జాతీయ బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ యేడాది ఈ నెలలోనే అంతరాష్ట్ర కబడ్డీ పోటీ లు నాగార్జునసాగర్‌లో నిర్వహించారు. క్రీడా కారులు జాతీయ పోటీల్లో పాల్గొనేలా శిక్షణ ఇచ్చిన కర్తయ్య జిల్లాకే గర్వకారణంగా నిలిచారు.



కర్తయ్యను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు (ఫైల్)

సారా కేసులో మహిళకు జరిమానా

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పొర్లగడ్డ తండాకు చెందిన ఉదావత్ హస్లీ సారా తయారు చేసి విక్రయిస్తుండడంతో కేసు నమోదు చేసి రూ.50వేలు జరిమానా విధించినట్లు బుధవారం ఎక్సైజ్ సీఐ బాలజీనాయక్, ఎస్‌ఐ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హస్లీ గతంలో సారా కేసులో బైండోవర్ చేశామని, బైండోవర్ ఉల్లంఘించడంతో నోటీసులు అందజేసి జరిమానా విధించినట్లు తెలిపారు.

గద్దర్ గానం.. తెలంగాణ వేదం

- పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేష్ రెడ్డి

సూర్యాపేట: గద్దర్ అన్న గానం తెలంగాణ వేదం అని తెలం గాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని శుభమస్తు బాంకెట్ హాల్లో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో నిర్వహిం చిన గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. గద్దర్ అన్న పాటకు పోరాటం నేర్పి తన గళాన్ని తూటాగా మార్చారన్నారు. అన్యాయంపై పాటను ఎక్కుపెట్టిన తెలంగాణ సాంస్కృత శిఖరం గద్దర్ అన్న అన్నారు. ఆయన గొంగడి తెలంగాణ నడవడిని, గొంతు తెలంగాణ ధిక్కార స్వరం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివ ర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఖాసిం, పసునూరి రవీందర్, వంగపం డు ఉష, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, సునీల్, వేముల పుష్ప, గిద్దె రామ నర్సయ్య, నవిల ఉపేందర్, భారీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఏపూరి సోమన్న, నాయకులు



అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఏపూరి సోమన్న, కవులు, కళాకారులు, నాయకులు



త్యాగాల పాట సీడీ ఆవిష్కరిస్తున్న పటేల్ రమేష్ రెడ్డి, ప్రొఫెసర్ ఖాసిం, ఏపూరి సోమన్న

కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని 7వ వార్డు భద్రావతి కాలనీలో బుధవారం కుక్కలో దాడిలో చిన్నారికి గాయాలయ్యాయి. ఆటిపాముల మహేం దర్ కుమారుడైన సుశాంత్ మధ్యాహ్నం ఇంటివద్ద ఆడుకుంటుండగా కుక్కలు వచ్చి చిన్నారిపై దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారికి భుజం, కాలు, రొమ్ము భాగంలో గాయాలయ్యాయి. వెంటనే చిన్నారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించారు.

మెడికల్ షాపులు, క్లినిక్‌ల తనిఖీ

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని పలు మెడి కల్ హాళ్లను క్లినిక్‌లను డ్రగ్ కంట్రోలర్ జిల్లా అధికారి అశ్వినికుమార్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రిజిస్టర్లను, సేల్ బిల్లులను పరిశీలించారు. అనంతరం మండల కేం ద్రంలో నిర్వహిస్తున్న క్లినిక్‌లను తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా క్లినిక్‌లను నిర్వహిస్తే చట్టప రమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ద్రవరూప ఎరువులతో తగ్గనున్న పెట్టుబడి

- 8 శాతం అధికంగా చేతికొస్తున్న పంట
- ఘన రూప ఎరువులతో పోలిస్తే పోషకాలు ఎక్కువే
- అవగాహన సదస్సుల నిర్వహణలో అధికారులు విఫలం

పెద్దవూర: సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నవిధంగానే వ్యవసాయ రంగంలో కూడా విప్లవాత్మక మార్పులు వస్తు న్నాయి. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయ డంతోపాటు రైతులకు ఆర్థిక ఇబ్బందులను తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఎరువుల ఖర్చులను తగ్గించే ప్రయత్నం చేస్తోంది. గతంలో పంటలకు డీఏపీ, యూరియా గుళికల రూపంలో వేసేవారు. ఒక్కోటి 50 కిలోల బస్తా మార్కెట్లో అందుబాటులో ఉండేది. ఏళ్ల తర బడి కొన్ని రకాలైన పంటలకు రసాయన ఎరువులను అధిక మోతాదులో వినియోగిస్తున్నారు. అధికంగా రసాయన ఎరువుల వాడకం మంచిది కాదని తెలిసినా గత్యంతరం లేక రైతులు వీటిని వినియోగిస్తున్నారు. రసాయన ఎరు వుల వాడకం రైతుల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని భావించిన కేంద్ర ప్రభుత్వం.. ద్రవరూప యూరియా, డీఏపీలను తయారు చేయించింది. మూడేళ్ల క్రితమే నానో యూరియా మార్కెట్లోకి రాగా గత యేడాది నుంచి ద్రవ రూపంలో ఉండే డీఏపీ సైతం అందుబాటులోకి వచ్చింది.



నానో డీఏపీ, నానో యూరియా డబ్బాలు

ఘన రూపంలో ఉండే 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350, యూరియా బస్తా రూ.266 ధర మార్కెట్‌లో ఉంది. కాగా ఇఫ్కో కంపెనీ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన నానో డీఏపీ అర లీటరుకు రూ.600, యూరియా అర లీటర్‌కు రూ.240 ధర తో మార్కెట్‌లో అందుబాటులో ఉంది.

ద్రవరూప ఎరువుల ప్రయోజనం

అధికారుల అంచనా ప్రకారం ద్రవరూప ఎరువులతో పం టకు ప్రయోజనం సుమారు 90 శాతం అధికంగా ఉంటుం దని అంచనా. అరలీటరు నానో డీఏపీ, యూరియా డబ్బా 50 కిలోల బస్తాతో సమానం. ఎకరానికి అరలీటరు నానో డీఏపీ సరిపోతుంది. వరి నాటు వేసేటప్పుడు ఘనరూప డీఏపీ ఎంత విస్తీర్ణంలో వినియోగిస్తామో, అరలీటర్ ద్రవ రూప డీఏపీ పొలంలో పిచికారీ చేస్తే సరిపోతుంది. ద్రవరూ పంలో పిచికారీ చేయడం వల్ల అదనంగా పోషకాలు సైతం ఉండడంతో మొక్కల నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తుంది. దీంతో ఆకుల్లో కిరణజన్య సంయోగ క్రియ పెరుగుతుంది. మొక్క వేర్లలో కణజాలం వృద్ధిచెంది, పంట ఉత్పత్తిలో పోషక విలువలు పెంచుతుంది. డీఏపీ, యూరియాల బస్తాల కంటే ద్రవరూప ఎరువుల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ఘన రూపంలో ఉండే ఎరువులు చాలా వరకు మొక్కకు అందకుం డా వృథా అవుతాయి. ద్రవరూప ఎరువులు నేరుగా మొక్కపై పిచికారీ చేయడంతో వృథా ఉండదు.

పాడి పంట

అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం

గ్రామాల్లో రైతులకు ద్రవరూప ఎరువులపై అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారులు విఫలమవుతున్నా రని పలువురు పేర్కొంటున్నారు. నానో డీఏపీ, యూరియా మార్కెట్‌లో ఉందని చాలామంది రైతులకు తెలియదు. వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్ప టికే వానాకాలం సీజన్ సగం పూర్తి కావొచ్చింది. కానీ ఇప్ప టికీ అధికారులు ఫర్టిలైజర్ దుకాణాల్లో నానో డీఏపీ, యూరియా స్టాక్‌ను రైతులకు సరిపడా అందుబాటులో ఉం చడంలో పూర్తిగా విఫలమయ్యారు. అలాగే పంటల సాగుపై అవగాహన సదస్సుల నిర్వహణ కరువైందని వ్యవసాయ అధికారులపై విమర్శలు లేకపోలేదు.

అవగాహన కల్పించాలి



ద్రవరూపంలో ఉండే యూరియా, డీఏపీ వాడ కంపై అధికారులు గ్రామా ల్లో సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలి. ఫర్టిలైజర్ దుకాణాల్లో ద్రవరూప ఎరువులను అందు బాటులో ఉంచాలి. ఘన, ద్రవ రూప ఎరు వుల వాడకంలో గల తేడాలను, లాభాలను రైతులకు వివరించాలి.

–గాలి సైదిరెడ్డి, రైతు, కొత్తగూడెం

పంట దిగుబడి పెరుగుతుంది



ద్రవరూప యూరియా, డీఏపీ ఉపయోగంపై రైతు లకు ఎలాంటి అనుమానం అవసరం లేదు. గుళికల ఎరువు కంటే నానో ఎరువులు చాలా మేలై నవి. వరి నాటుకు ముందుగా ఒకసారి మాత్రమే నానో డీఏపీని పొలంలో పిచికారీ చేయాలి. అలాగే నానో యూరియాను లీటర్ నీటికి 2మి.లీ. లేదా 4మి.లీ. చొప్పున కలిపి మొదటగా పంట పెరుగు దల దశలో.. తర్వాత నెలలోపు పూత దశ లో పిచికారీ చేయాలి. రైతులకు సుమారు 8 శాతం పంట దిగుబడి పెరుగుతుంది.

– సందీప్, వ్యవసాయ అధికారి, పెద్దవూర